# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Muravath Raju, S/o. Muravath Haalya, Age: 32 years, Occ: House hold, R/o: H.No. 5-54/1, Lokyathanda village Velair mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

In Lokyathanda village, a RCC building house bearing number 2-61 total open place to an extent of 472.22 Square yards its equivalent to an extent of 394.77 Square meters, in which a constructed RCC building house was to an extent of 911.90 Square feets, within the boundaries

East: House of Muravath Raju,
West: House of Muravath Lingaiah,
North: GP Road,
South: Open place of Muravath Sampathi,
Is situated Lokyathanda village Velair mandal of Hanamakonda dist
Date: 21-11-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**REAL ESTATE**



★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358

NTK-316683

**WANTED**




★ **రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల** సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## 24 గంటల కరెంటు.. రైతుకు ఊపిరి

**- పోశయ్య, రైతు సీతారాంపురం**



నర్సంపేట : సీఎం కేసీఆర్ వ్యవసాయానికి కరెంటు సమృద్ధిగా ఇస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్టు మూడు గంటల కరెంటు సరిపోదు. కాంగ్రెస్ పాలన వస్తే అంధకారం తప్పదు. గతంలో కాంగ్రెస్ పాలనలో రైతులు అవస్థలు పడ్డారు. అప్పట్లో ఎన్నోసార్లు కరెంటు కోసం సబ్‌స్టేషన్లను ముట్టడించాం. వచ్చీరాని కరెంటుతో మోటర్లు కాలిపోయేవి. రిపేర్ చేయించడం వల్ల రైతులపై ఆర్థికభారం పడేది. నీరు అందక పంటలు ఎండిపోయేవి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మొద్దు. వ్యవసాయానికి 24గంటల కరెంటుతో ఎంతో మేలు జరుగుతున్నది. పంటలకు నీరు అందించేందుకు ఏ సమయంలోనైనా రైతులు మోటర్లు పెట్టుకుంటున్నారు. రైతులు ఆలోచించి రైతు ప్రభుత్వానికి అండగా నిలువాలి. కరెంటు మూడు గంటలు ఇస్తమన్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలి.



## కాంగ్రెస్ వస్తే రైతులకు కష్టాలే..

**- బుర్ర సారయ్య, రైతు, మడిపల్లి**

హసన్‌పర్తి : నేను 40ఏండ్ల నుంచి వ్యవసాయం చేస్తాన.. గతంలో నీళ్లు లేక పంటలు ఎండిపోయేది. కరెంటు ఎప్పుడు వస్తదో తెలువని పరిస్థితి ఉండేది. రాత్రి పూట కరెంటు పెట్టబోయి రైతులు కరెంటు షాకులతోటి, పాములు కుట్టి ఎందరో చనిపోయిండ్లు. విత్తనాలు, ఎరువులు దొరుకక లైన్ల నిలబడి ఎన్నో ఇబ్బందులు పడ్డం. కానీ తెలంగాణ వచ్చినంక ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా 24గంటల కరెంటు ఇచ్చి, కాళేశ్వరం నుంచి నీళ్లను తెచ్చి చెరువులు నింపడంతో పంటలు బాగ పండుతానయ్. రైతుబంధుతో పెట్టుబడికి ఎకరాకు రూ.10వేలు ఇచ్చి ఆదుకున్నడు. రైతు బీమాతో బాధిత కుటుంబాలకు వారం రోజుల్లోపే రూ.5లక్షలు ఇచ్చి భరోసా ఇచ్చిండు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి పంటలకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నడు. కాంగ్రెస్ వస్తే 50 ఏండ్లు ఎనుకకు పోవాల్సిందే. రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తరు. మళ్లా ఆత్మహత్యలే శరణ్యం. పంటలు ఎండి రాత్రివేళల్లో కరెంటు పెట్టబోయి ప్రమాదాలకు గుర్వై ఇబ్బందులకు పడాల్సిందే. రైతులు కాంగ్రెస్ పార్టీని నమ్మరు. మళ్లా కేసీఆర్ గెలిస్తేనే రైతులు బాగుపడుతరు.

## అప్పటి కరెంటు కష్టాలు మళ్లీ వద్దు

**- గడ్డమీది ధనుంజయ్, రైతు, ఊకల్**



గీసుగొండ : అప్పటి కరెంటు కష్టాలు మళ్లీ రావద్దు. రాత్రి పూట బావుల కాడ పండుకునేటోళ్లం. కరెంటు ఎప్పుడు వస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వదు. దీంతో అక్కడే కావలి కాసేటోళ్లం. రాత్రి పూట ఇచ్చే కరెంటుతో గ్రామంలో చాలా మంది రైతులు నీళ్లు పెట్టేందుకు పోయి కరెంటు షాక్‌తో, పాముల కాటుకు గుర్వై చనిపోయారు. కరెంటు సరిగా రాక పంటలు ఎండిపోయేవి. తెలంగాణలో ఇప్పుడు 24 గంటల కరెంటు వస్తుండడంతో రైతులు అవసరం వచ్చినప్పుడల్లా నీళ్లు పారించుకుంటున్నరు. ఎవుసం సక్కగా ఉంది. రెండు పంటలు పండిస్తు రైతు రాజుగా జీవిస్తుండు. పుట్ల కొద్ది వడ్లు పండుతానయ్. మళ్లీ కాంగ్రెస్ వస్తే రైతులు బావుల కాడ పండుకోవాలె. ఆ కష్టం మళ్లీ మాకు వద్దు.

## 3 గంటల కరెంటుతో దొయ్య పారదు

- **10 హెచ్‌పీ మోటర్లతో భూగర్భ జలాలు అడుగంటడం ఖాయం**



నల్లబెల్లి : 10 హెచ్‌పీ మోటర్లు బిగిస్తే ట్రాన్స్‌కో పరిస్థితి అధోగతి పాలే. నల్లబెల్లి మండలంతో పాటు నర్సంపేట నియోజకవర్గంలో 100 కేవీ, 63 కేవీ, 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల సాయంతో రైతులు బావులు, బోర్ల వద్ద 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు బిగించి పంటలకు నీరందిస్తున్నారు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కింద 3 హెచ్‌పీ మోటర్లు 30, 5 హెచ్‌పీ అయితే 18 మోటర్లు నడుస్తాయి. అదే కాంగ్రెస్ నాయకుల లెక్క ప్రకారం 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కింద 10 హెచ్‌పీ మోటర్లు కేవలం 9 మాత్రమే నడుస్తాయి. అంటే మిగతా 3 హెచ్‌పీ మోటర్లు వాడే 19 మందికి సరిపడా విద్యుత్ ఇవ్వాలంటే మరో 150 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ అదనంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అంటే ప్రభుత్వంపై పెద్ద మొత్తంలో అదనపు భారం పడుతుంది. అంతేగాక 10 హెచ్‌పీ మోటర్లు ఒకేసారి ఆన్ చేస్తే గ్రిడ్ సబ్‌స్టేషన్లు దగ్ధమయ్యే ప్రమాదం ఉంది. అలాగే ఈ మోటర్ల వల్ల భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతాయి. దురదృష్టవషాత్తు 10 హెచ్‌పీ మోటర్ కాలిపోతే వైండింగ్ చేయించేందుకు రైతుకు అధిక భారం అవుతుంది. అంతేగాక ప్రస్తుతం తెలంగాణలో రైతులు వ్యవసాయ బావుల వద్ద ఒక సర్వీస్ కు కేవలం రూ. 365 చార్జీ చెల్లిస్తున్నారు. అంటే నెలకు ఒక వ్యక్తి సెల్‌ఫోన్ బిల్లు కంటే తక్కువే చెల్లిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు 3 గంటల కరెంటు ఇస్తామంటున్నారు. ఈ కరెంటుతో ఒక్క దొయ్య కూడా పారదు. దీంతో రైతులకు మళ్లీ కరెంట్ కష్టాలు మొదలవడం ఖాయం. కేవలం అధికారం కోసమే కాంగ్రెస్ సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన లోనే రైతులు నాలుగు రాళ్లు ఎనకేసుకుంటున్నారు. రైతుల నోట్లో మట్టి కొట్టేందుకే కాంగ్రెస్ కుట్ర పన్నుతుంది. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటరు ఓటు ద్వారా కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలి. బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలి.

**- మోడెం భద్రయ్య, సుభద్ర ఎలక్ట్రికల్ అండ్ మోటర్ వైండింగ్ షాపు యజమాని, నల్లబెల్లి**

## కాంగ్రెస్ ఇచ్చే కరెంటుతో గడ్డి కూడా పెంచలేం..

**- పోగులకొండ సాయిలు, రైతు, రాయపర్తి**



రాయపర్తి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఒచ్చిన కాన్నుంచి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేవు. ఇరాం లేకుండా 24గంటలు కరెంట్ ఇస్తుండటంతో రైతులమంతా ఆడుకుంట పాడుకుంటా బంగారు పంటలు పండించుకుంటానం. పంటలకు నీళ్లు పారిచ్చేందుకు తెల్లందాంక బాయిలకాడికి.. బోర్లకాడికి పోవుడు తప్పింది. కరెంట్ తిప్పలు లేకపోవడంతో రైతులమంతా ఉన్నకాడికి సేద్యం చేసుకుంటూ సుఖంగా ఉంటానం. 24 గంటల కరెంట్‌ను 3 గంటలకు తగ్గించినట్లయితే గొడ్డు, గోదాకు గడ్డి కూడా పెంచే పరిస్థితి ఉండదు. ఎన్నడో పోయిన కరెంట్ బాధలను మళ్ల తీసుకొస్తామంటున్న పార్టీలను రైతులు, రైతు కూలీలు, రైతు కుటుంబాలు ఆదరించవు, మళ్లా ఏ ప్రభుత్వం ఒచ్చినా 24 గంటల విద్యుత్ ఇయ్యాల్సిందే.



## మూడు గంటల కరెంటుతో నష్టం

**- ఈర్య, రైతు, మంగలితండా**

నర్సంపేట : మూడు గంటల కరెంటుతో ఎంతో నష్టం జరుగుతుంది. గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు అన్నీ ఇన్నీ కావు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరెంటు సరఫరాను చక్కదిద్దిన చరిత్ర బీఆర్ఎస్ సర్కారు, సీఎం కేసీఆర్‌దే. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ వస్తే కరెంటు ఉండదని అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కానీ, దానికి విరుద్ధంగా తెలంగాణలో 24 గంటల పాటు నిరంతరాయంగా కరెంటు సరఫరా జరుగుతున్నది. సాగుకు ఉచితంగా కరెంటును అందిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు ఎక్కువగా ఉండేవి. కోతలతో విసుగెత్తి ఎన్నోసార్లు రైతులు అధికారులను నిర్బంధించిన దాఖలాలూ ఉన్నాయి. ఆ చరిత్రను ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే మూడు గంటలే కరెంటు ఇస్తే పంటలు ఎలా పండించాలి. లో వోల్టేజీ నుంచి కరెంటు మోటర్లను ఎలా కాపాడుకోవాలి.. పంటలు ఎండిపోకుండా ఎలా చూడాలి. ఇప్పుడు 24గంటల కరెం టుతో ప్రమాదాలు కూడా తగ్గిపోయాయి. గతంలో రాత్రుళ్లు ఎంతో మంది విష పురుగుల బారిన పడి, విద్యుత్ షాక్‌లతో రైతులు అసువులు బాసారు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనతి కాలంలోనే 24గంటల పాటు నాణ్యమైన కరెంటును అందిస్తున్నది. మళ్లా బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటాం. రైతులు కాంగ్రెస్‌ను నమ్మరు. కరెంటుపై ఆ పార్టీ నాయకుల మాటలు అర్థరహితం.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **HANAMKONDA Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **MODEM RAMESH, S/O. VEERA SWAMY,** Resident of Siddhapoor, Siddhapur, Warangal. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All that the vacant land plot admeasuring to an extent of 186.55 Sq.Yards equivalent to 155.97 Sq.Mtrs., Out of Sy.No. 275, of Waddepally Revenue Village, Situated at Excise Colony, within the limits of Greater Warangal Municipal Corporation, previously Warangal Urban District, presently Hanumakonda City and District, and within the Registration District jurisdiction of District Registrar Warangal and Sub-District Jurisdiction held by the joint Sub-Registrar-I & II of R.O. Warangal failing under these boundaries: East: House of others, West: Plot of Modem Manoj Kumar and after that 30 feet Road, North: H.No. 2-7-333/1 of Kanatala Ramachandra Reddy, South: 30'-0" wide Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **HANAMKONDA Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **MEDI RAJINI @ PUPPALA RAJINI, D/o. MUTHAIAH, W/o. LOKESH,** Resident of H.No. 20-4-75, Kapuwada, Warangal Fort-506005. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The open Plot No. 24 admeasuring to an extent of 200.00 Sq.Yards or 167.22 Sq.Mtrs., in Sy.No's. 152/A, 153/C & 154/A, situated at Urus village, Warangal City, Mandal & District, within the City Municipal Corporation Limits, Warangal and within the limits of Registration District, Warangal and Sub-Registrar, Warangal Fort and bounded by: East: 15'-0" Road, West: Plot No. 25, North: Plot No. 23, South: 30'-0" Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**IN THE COURT OF THE FAMILY COURT, WARANGAL AT HANAMKONDA**

**O.P. No. 106 of 2022.**

Between:
Vallakatla Swathi ...Petitioner
And
Vallakatla Bharath ...Respondent

To
Vallakatla Bharath, S/o. Raju, Aged: 27 years, Occu: Auto Driver, R/o. H.No. 11-22-230, Kashibugga, Warangal.

**NOTICE**

The above named petitioner has filed the above Divorce O.P. under Section 13 (1) (i) (ib) of the Hindu Marriage, Act, 1955 against the respondent and the same is posted on 08-12-2023 at 10.30 A.M. for your appearance before this Hon'ble Court and you may be appeared either in person or through an advocate failing which the matter will be decided ex-parte.

"BY ORDER OF THE COURT"

Sd/- **THATIKONDA SADASHIVUDU**
Advocate,
R/o. H.No.10-8-101, Girmajipet, Warangal.